తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

ఆదివారం
27 జూలై 2025 | పేజీలు : 08



# నేనే రాజు... నేనే మంత్రి

## ఎవ్వరికీ సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు

### అక్రమ నిర్మాణాల సంగతి అధికారులకూ తెలుసంట..!

- "బకాసురుల బాగోతం"లో ఉన్నతాధికారుల పాత్రపై అనేక అనుమానాలు
- ఏమైనా చేసుకోండి.. నాకు నచ్చినట్టు నేనుంటా..
- మొహం చాటేస్తూ.. మాట్లాడుతున్న సర్కిల్ -18 ఏసిపి ఇంజ శ్రీనివాస్







పాత్రికేయుల ప్రాథమిక కర్తవ్యం ప్రశ్నించడం..! ఎక్కడ అవినీతి జరిగినా, ప్రభుత్వ ఖజానాకు గండికొట్టే చర్యలకు ఒడిగట్టినా.. ప్రజలకు ఇబ్బందులు కలిగించినా ఎత్తిచూపడం విలేకరి బాధ్యత..! అలాంటిది కండ్లముందే కోట్ల రూపాయలు కొల్లగొడుతుంటే.. సర్కారుకు రావాల్సిన ఆదాయానికి చిల్లుపెడుతుంటే చూస్తూ ఊరుకోలేదు "జనంసాక్షి"..! గల్లిగల్లీలో తిరిగి గుట్టుగా నిర్మిస్తున్న అక్రమ కట్టడాల బాగోతాన్ని గుర్తించింది. దాని వెనకాల నడిచిన తతంగాన్ని, నడిపించిన "బకాసురుల" బండారాన్ని బయటకు లాగింది. గుట్టురట్టు కావడాన్ని జీర్ణించుకోలేక సదరు ఆఫీసరు ఎన్నివిధాలా విలేకరి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేందుకు విఫలయత్నం చేసినా వెరవలేదు. కేసులు పెట్టినా జంకకుండా "జనం"సాక్షిగా మరిన్ని అవినీతి పర్వాలను వెలుగులోకి తెచ్చేందుకు కృషిచేసింది. ఐతే, వీటన్నింటికి సమాధానం చెప్పకుండా మొహం చాటేస్తూ.. ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని అడిగినందుకు మరోసారి పాత్రికేయులపైకి రుసరుసలాడటం ఒక్క ఇంజా శ్రీనివాస్‌కే చెల్లు..!!

ఖైరతాబాద్, జూలై 26 (జనంసాక్షి) :

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఖైరతాబాద్ జోనల్ సర్కిల్-18 డిప్యూటీ కమిషనర్ సమ్మయ్యను కలవడానికి వెళ్లిన విలేకరులకు డిప్యూటీ కమిషనర్ ఛాంబర్ లోనే జిహెచ్ఎంసి సర్కిల్ -18 అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఇంజా శ్రీనివాస్ తారసపడ్డారు. డీసీతో పాటు ఏసీపీని కూడా గౌరవంగా పలకరించారు. సర్కిల్ -18లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు, వాటిని అరికట్టే దిశగా చర్యలు, 30 అక్రమ నిర్మాణాల గురించి ఫిర్యాదులపై స్పందన ఉన్నదా? విజిటింగ్ అవర్స్ లో ప్రజలకు అందుబాటులో ఉండటం లేదు కదా అని అడిగినందుకు ఏసీపీ విచక్షణ మరిచారు. ప్రభుత్వ ఉద్యోగినన్న సంగతి మర్చిపోయి డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య ముందే డీసీ చాంబర్ లోనే నియంత లాగా వ్యవహరిస్తూ "అక్రమ నిర్మాణాలపై ఏం చర్యలు తీసుకోను. ఏం చేసుకుంటారో చేసుకోండి. ఉన్నత అధికారులకు ఎవరికీ భయపడేది లేదు. నేను ఎవరికీ ఏం సమాధానం చెప్పను. నాకు నచ్చిన వాళ్లకే సమాధానం చెప్తా. నాకు నచ్చినట్టు చేస్తా. నాకు కూల్చాలనిపిస్తే కూలుస్తా.. లేకపోతే కూల్చను" అంటూ తెగేసి చెప్పడం గమనార్హం. అవసరమైతే కోర్టు స్టే తెచ్చి వాటిని కాపాడుతామన్నట్టు ఆయన వ్యవహార శైలి ఉండటం అనేక అనుమానాలకు తావిస్తోంది. అక్రమ నిర్మాణాలపై అడిగే హక్కు మీకు లేదంటూ కనీసం మొహం చూడకుండా మాట్లాడటం ఏమిటో ఆయనకే తెలియాలి.

## పై అధికారాలకు వాటాలు ఉన్నాయా..?

జిహెచ్ఎంసిలోని ఉన్నతాధికారులు తనను ఎవరు ఏం చేయలేరన్నట్టు ఏసీపీ ఘంటాపథంగా చెప్పడం వెనుక ఆయన బలం ఏమిటనే ప్రశ్నలు రేకెత్తుతున్నాయి. ఏమైనా రాసుకోండి అంటూ పొగరుగా మాట్లాడుతున్న ఏసీపీ ఇంజా శ్రీనివాస్.. దీన్ని కూడా వీడియో తీసి ఎవ్వరికైనా పంపించుకోండి అంటూ అహంకారంగా సమాధానం ఇస్తున్నారంటే సామాన్యుల పట్ల ఆయన ప్రవర్తన ఎలా ఉంటుందో ఇట్టే అర్థమైపోతోంది. ఐతే.. ఉన్నతాధికారులకు కూడా అక్రమ నిర్మాణాల గురించి తెలుసు అని అక్కడినుంచి హడావుడిగా వెళ్ళిపోయిన ఆయనకు పై అధికారులే ఏమైనా క్లియరెన్స్ ఇచ్చారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిహెచ్ఎంసిలోని 30 సర్కిళ్లలో ఏ అసిస్టెంట్ సిటీ ప్లానర్ కి లేని ప్రత్యేకత ఎక్కడినుంచి వచ్చిందో..? అడిగిన వారిని బెదిరింపులకు గురిచేయడం, ఇష్టారీతిన మాట్లాడటం వంటి చర్యలకు పాల్పడుతున్నారంటే ఆయన వ్యవహారాలకు ఇంకొందరు అధికారులు కూడా మద్దతు పలుకుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్వయంగా ఏసీపీ ఇంజా శ్రీనివాసే.. అక్రమ వ్యవహారాలన్నీ ఉన్నతాధికారులకు తెలుసు అని చెప్పడం కూడా అదే సంకేతాలిస్తోంది. మరి జిహెచ్ఎంసిలోని ఉన్నతాధికారులు అక్రమ కార్యకలాపాలపై ఇకనైనా స్పందిస్తారా..? ఇదే సాగదీత వైఖరి కొనసాగిస్తారా..?






# కుల, మత రహిత సమాజం వైపు అడుగులు

- తెలంగాణలో కుల రహితుల సంఖ్య 3.9%
- కుల నిర్మూలన సంఘం సాధించిన విజయం

**హయత్ నగర్, జులై 26 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రం లో కుల రహితుల సంఖ్య 3.9% అని తేల్చిన సామాజిక సర్వే, 53 యేండ్ల చరిత్ర కలిగిన కుల నిర్మూలన సంఘం సాధించిన మరో విజయం అని కుల నిర్మూలన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి వహీద్, కార్యదర్శి డిఎల్ కృష్ణచంద్ర లు తెలిపారు. గత సంవత్సరం తెలంగాణలో జరిగిన సామాజిక సర్వే సందర్భం గా కుల నిర్మూలన సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి కుల రహితులకు, మత రహితులకు ప్రత్యేక కాలమ్ కేటాయించాలని రాష్ట్ర వ్యాప్తంగా వినతి పత్రాలు సమర్పించింది. కానీ ఎలాంటి ఫలితం లేకపోవడంతో కుల నిర్మూలన సంఘం పక్షాన హైకోర్టులో రిట్ పిటిషన్ (డబ్ల్యూపినం. 80828/2024) దాఖలు చేశారు. హై కోర్టు స్పందిస్తూ ప్రభుత్వానికి కుల రహితులకు, మత రహితులకు ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలనే ఆదేశం తో మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. దానికి ప్రతిస్పంద నగా తెలంగాణ ప్రభుత్వం కుల, మత రహితులకు ప్రత్యేక కాలమ్ తో పాటు కుటుంబం లో కులాంతర వివాహం చేసుకున్నవారి వివరాలను సేకరించే విధంగా సామాజిక సర్వేలో ఏర్పాటు చేశారు. దీని ఫలితంగా "మాకు కులం లేదు" అని ప్రకటించిన వారి సంఖ్య 3.9% అని తేలింది. వాస్తవానికి ఈ సంఖ్య మరింత ఎక్కువ గానే ఉంటుంది. సర్వేకు కేవలం రెండు రోజుల ముందు ఈ నిర్ణయం జరగడం వలన సర్వే నిర్వహించిన సిబ్బందికి దీనిపై పూర్తి అవగాహన లేకపోడం తో పూర్తి స్థాయిలో సమాచారం నమోదు కాలేదు. మత రహితుల వివరాలు తెలియాల్సి ఉన్నది. కులం వద్దు, మతం వద్దు అనుకునే వారిని ప్రత్యేకంగా గుర్తించడం దేశ చరిత్రలో ఇదే మొదటి సారి అని వారు అన్నారు. విప్లవాత్మకమైన నిర్ణయాలు



తీసుకుంటూ దేశ భవిష్యత్తుకు కొత్త ఆశలు చిగురింప చేస్తున్న రాహుల్ గాంధీ కి, మా అభ్యర్ధనను మన్నిస్తూ వెంటనే స్పందించి తెలంగాణను లౌకిక భారతం వైపు నడిపిస్తూ దేశానికి దిశా నిర్దేశం చేసే విధంగా చర్యలు తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు కుల నిర్మూలన సంఘం అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిర్ణయం జరగడం లో సహకరించిన ఎమ్మెల్సీ కోదండరాం, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, కొప్పుల రాజు ఐఏఎస్, ఆకునూరి మురళి ఐఏఎస్ లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాబోయే రోజు లలో కుల, మతాలకు అతీతం గా సమ సమాజ స్థాపనకు ఇది నాందిగా నిలుస్తుందని, డా.బి.ఆర్. అంబేద్కర్ కలలు కన్న కుల రహిత సమాజం సాకారమవుతుందని వారు అభిప్రాయపడ్డారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోండి

- పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ నేతల ఫిర్యాదు




**కేశంపేట్ , జూలై 26 (జనంసాక్షి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ నేతలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రైవేట్ హ్యాకర్ల తో హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేయించి వారిని బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని ఆరోపణలు చేసిన కౌశిక్ రెడ్డి పై కాంగ్రెస్ నేతలు తీవ్రంగా మండిపడ్డారు. తమ నాయకుడి పై అవమానకర రీతిలో వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదన్నారు. శాంతి భద్రతలకు వాటంకం కలిగించే విధంగా వ్యవహరించిన కౌశిక్ రెడ్డి పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నేతలు యెన్నం శ్రీధర్ రెడ్డి, బీస కరుణాకర్ రెడ్డి, అనసూయమ్మ, హరీశ్వర్ రెడ్డి , నాగేశ్వర్, రమణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు సిఐ నరహరి కి విజ్ఞప్తి చేశారు.

## స్థానిక సంస్థల్లో గెలుపు దిశగా

- చేవెళ్ల బిజెపి ఇంచార్జ్ కె ఎస్ రత్నం



**షాబాద్, జూలై 26(జనంసాక్షి):** వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి పంచాయతీ నుండి గెలుపు దిశగా నిలవాలని చేవెళ్ల బిజెపి ఇంచార్జ్ కె ఎస్ రత్నం అన్నారు. శనివారం మండల పరిధిలో గల ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంచర్ల ప్రకాష్, మండల అధ్యక్షులు మద్దూరి మానయ్యతో కలిసి స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో పోటీ చేయాలని విజయం సాధించాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పతనం అంచున ఉంది, కాంగ్రెస్ ప్రభుత్వం పై భారీ ఎత్తున వ్యతిరేకత ఉందని, రాబోయే రోజుల్లో కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రబారి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు సతీష్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్, మాజీ మండల అధ్యక్షులు కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాజీవ్ రెడ్డి, స్వచ్ఛభారత్ సెల్ కన్వీనర్ రాము, సురేష్, సత్యనారాయణ, రవి గౌడ్, రాజు, రాఘవేందర్, మురళీధర్ రెడ్డి, గోపాల్, శ్రీను, సందీప్, నరేందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు పిపిఈ కిట్‌లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ జూలై 26 (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్(పిపిఈ) అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారి శుధ్య కార్మికుల శ్రమ వెల కట్టలేనిదన్నారు. పరిసరాల పరిశుభ్రతను కాపాడడంలో పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితిలో కూడా వారు అందించిన సేవలు ప్రతి ఒక్కరికి గుర్తుండిపోయాయన్నారు. ముఖ్యంగా వర్షా కాలంలో అంటూ రోగాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవడంలో పరిశుద్ధ కార్మికులు ముం దు వరుసలో ఉంటారని తెలిపారు. కార్మికులు పిపిఈ కిట్లను తప్పనిసరిగా వినియో గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ కృప కమిషనర్ నరసింహ, ఏఎమ్‌హెచ్‌ఓ కవిత, ఎస్ఎఫ్ఏలు , పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## లబ్ధిదారుల అకౌంట్లో డబ్బులు జమ

**కేశంపేట, జూలై 26 (జనంసాక్షి) :** మండల పరిదిలోని చింతకుంట పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్ లలో మొదటి విడత బిల్లు జమ అయినట్లు కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ తెలిపారు. గ్రామంలో బేస్మెంట్ లెవెల్ పూర్తిచేసిన 8 మంది లబ్ధిదారుల బ్యాంకు అకౌంట్లో ఒక లక్ష రూపాయలు జమ అయ్యాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదల సొంతింటి కల సాకారం అవుతుందన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో గ్రామంలో పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం చేపట్టాలని మల్లేష్ యాదవ్ సూచించారు.

## బోనాల ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి కార్పొరేటర్



**ఉప్పల్ జూలై 26 (జనంసాక్షి):** ఉప్పల్ చిలుకనగర్ డివిజన్‌లో జరిగే బోనాల ఉత్సవాలకు ఏర్పా ట్లన్నీ సిద్ధం అవుతున్నాయ ని కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. శనివారం ఉదయం చిల్కానగర్ డివిజన్ లోని మార్ల మైసమ్మ, పోచమ్మ, మజ్జి గౌరమ్మ ఆల యాలతో పాటు ఇతర ఆలయాల వద్ద సౌకర్యాలను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్, జలమండలి, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి ఉత్సవాలు జరిగే ఆలయాలను కార్పోరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ సందర్శించారు. వర్షాకాల నేపథ్యంలో ఆలయాల పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండేలా పారిశుధ్య అధికారులు చర్యలు తీసుకో వాలని కోరారు.

## పోచారం గుట్ట ఆంజనేయ స్వామిని దర్శించుకున్న కొండల్ రెడ్డి



**రాజేంద్రనగర్,జూలై26 (జనంసాక్షి):** నార్సింగి మున్సి పాలిటీ పరిధిలోని పోచారం గుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంను ముఖ్యమంత్రి సోదరుడు ఎనుముల కొండల్ రెడ్డి శనివారం స్థానిక కాంగ్రెస్ నాయకు లతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులుఆ యనకు ఆశీర్వచనం అందజేశారు. అతి ప్రాచీనమైన పోచారం గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి భారీ విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్ ఆయనకు వివరిం చారు.ఈ కార్యక్రమంలో నార్సింగి, గుడిమల్కాపూర్ ఏఎంసీ చైర్మన్లు కోట వేణు గౌడ్, తలారి మల్లేష్ ముదిరాజ్, పిసిసి ప్రతినిధి ముందు జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆర్. నరసింహా, మేకల ప్రవీణ్ యాదవ్, జల్లి వెంకటేష్, మాజీ కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## యూరియా కొరత లేదు

- రైతులు ఆందోళన చెందొద్దు
- ఏవో శిరీష



**కేశంపేట్, జూలై 26 (జనంసాక్షి) :** మండలంలోని రైతులకు సరి పడా యూరియా అందుబాటులో ఉందని, యూరియా కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మండల వ్యవసాయ అధికారిని శిరీష అన్నారు. మండల కేంద్రంతో పాటు కొత్తపేట, తొమ్మిది రేకుల గ్రామాల్లో పిఎసిఎస్- కొత్తపేట ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యూరియా పంపిణీ కేంద్రాలను పిఎసిఎస్ చైర్మన్ గంధ్ర జగదీశ్వర్ గౌడ్ తో కలిసి ఆమె పరిశీలించారు. శుక్రవారం 75 మెట్రిక్ టన్నుల యూరియాను తెప్పించడం జరిగిందన్నారు. మరో 75 మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులోకి తేవడం జరుగుతుం దన్నారు. ప్రతి రైతుకు ఐదు బస్తాల యూరియాను అందజేయడం జరుగుతుం దన్నారు. రైతులు ఆందోళన చెందకుండా యూరియాను కొనుగోలు చేయాలని ఏవో సూచించారు.

## రైతులు వదంతులు నమ్మొద్దు

- యూరియా కొరత లేదు
- మార్కెట్ కమిటీ డైరెక్టర్ టి.కరుణాకర్



**కేశంపేట్ , జులై 26 (జనంసాక్షి) :** మండలంలోని రైతులకు సరిపడా యురియా అందుబాటులో ఉందని రైతులు వదంతులను నమ్మి ఆందో ళన చెందాల్సిన అవసరం లేదని మార్కెట్ కమిటీ డైరెక్టర్ టి.కరుణాకర్ అన్నారు. యూరియా కొరత ఏర్పడిందని కొందరు నాయకులు రైతులను తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్నారని కరుణాకర్ మండిపడ్డారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రైతులకు యూరియా కొరత ఏర్పడకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. మండల కేంద్రంతో పాటు కొత్తపేట, తొమ్మిది రేకుల గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేంద్రాలలో పూర్తిస్థాయిలో యూరియా ఉందని, రైతుల ఆందోళన చెందకుండా యూరియాను కొనుగోలు చేయాలన్నారు.

## రాచకొండ కమిషనరేట్ ట్రాఫిక్ డీసీపీ-1 మల్లారెడ్డిపై వేటు

**ఉప్పల్ జూలై 26 (జనంసాక్షి):** రాచకొండ ట్రాఫిక్ డీసీపీ-1 మల్లారెడ్డిపై చర్యలు తీసుకున్నారు. ఉప్పల్ కార్యాలయంలో మద్యం సేవించినట్టు, సిబ్బందితో కార్యాలయం శుభ్రం చేయించాడని ఆరోపణలు వచ్చాయి.అని స్పందించిన రాచకొండ సీపీ, మల్లారెడ్డిని డీజీపీ కార్యాలయానికి సరెండర్ చేయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. డీసీపీ-1గా మనోహర్రెడ్డికి ఇన్చార్జ్ బాధ్యతలు అప్పగించారు.దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## లారీటైర్ల క్రింద నలిగిన తండ్రి కూతురు

- షాద్ నగర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం
- తండ్రి కూతురు మృతి




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ స్థానిక చౌరస్తాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రీ కూతురు మృతి చెందారు శంషాబాద్ వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతున్న మైత్రి ని బస్సు ఎక్కించడానికి ఆర్టీసీ బస్టాండ్‌కు తండ్రి మచ్చేందర్ బైక్ పై వస్తుండ గా అతివేగంగా వచ్చిన లారీ బైక్ నిఢీ కొట్టడంతో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది స్పాట్ లోనే ఇద్దరు చనిపోయారు ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ విజయ్ కుమార్ తెలిపారు..

## ఎండిసిఎల్ ఆలయ ధర్మకర్తగా ధాత్రిక రాధాకృష్ణ



**మేడ్చల్ జూలై 26 (జనంసాక్షి):** మేడ్చల్ పట్టణంలోని శ్రీ దాక్షా యని సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త, చైర్మన్ గా దాత్రిక రాధాకృష్ణను కొనసాగిస్తూ ఎండోమెంట్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. 2023లో దేవాదాయ శాఖ ఉత్తర్వుల ప్రకారం దాత్రిక రాధాకృష్ణను ఆలయ ధర్మకర్త, చైర్మన్‌గా కొనసాగించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో శనివారం ఎండోమెంట్ ఇన్ స్పెక్టర్ ప్రణీత్, ఆలయ ఈవో కృష్ణమాచా ర్యులు మీడియాతో మాట్లాడుతూ.. శ్రీ ద్రాక్షాయని సమేత రామ లింగేశ్వర దేవస్థాన ధర్మకర్తగా, చైర్మన్‌గా దాత్రిక రాధా కృష్ణ కొనసాగుతారని వారు వెల్లడించారు. ఆలయానికి సంబంధించి న కార్యకలాపాలన్నీ దాత్రిక రాధాకృష్ణ ఆధ్వర్యంలో కొనసాగు తాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు అ య్యప్ప, కార్తీక్ లు రాధాకృష్ణను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో దాత్రిక శ్రీనివాస్ మూర్తి (బాబ్జీ), ఆలయ కమిటీ సభ్యులు రుద్ర జనార్దన్, ఎం శ్రీనివాస్ చారి, తోట రాజు, ఏ శ్రీనివాస్ గౌడ్, ఆర్ సంతోష్ గౌడ్, కే నర్సింగరావు, జలంధర్ రెడ్డి, కార్తీక్, శివాజీ, ఆకాష్ పాల్గొన్నారు.

## సేవా విభాగంలో నర్ల సురేష్‌కు గౌరవ డాక్టరేట్




**అల్వాల్, జులై26 (జనంసాక్షి):** సేవా కార్యక్రమాల్లో నిరంతరం విశిష్ట సేవలందిస్తున్న నర్ల సురేష్‌కు గౌరవ డాక్టరేట్ లభించింది. ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ, రియల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంయుక్త ఆధ్వర్యంలో హెూసూర్‌లోని ఫార్చ్యూన్ హెూటల్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఈ గౌరవాన్ని అందజేశారు. వివిధ రంగాల్లో విశేష కృషి పలువురు ప్రముఖులకు గౌరవ డాక్టరేట్లు అందజేశారు. ఈ సందర్భ ంగా నర్ల సురేష్ మాట్లాడుతూ "గత 25 ఏళ్లుగా చేస్తున్న సామాజిక సేవను గుర్తించి గౌరవ డాక్టరేట్ అందజేయడం ఎంతో ఆనందాన్ని కలిగించింది. మనంసంపాదించిన సంపదలో కొంత భాగాన్ని సమాజ సేవకు వినియో గిం చాలి. నిస్వార్థంగా చేస్తున్న సేవలు కొనసాగుతాయి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ , ఇతర డాక్టరేట్ అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

## పదవతరగతి ఉత్తమ ర్యాంక్ సాధించిన విద్యార్థిని సన్మాణించిన రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ జూలై 26 (జనంసాక్షి):** ఈరోజు ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ లోని ప్రజ్ఞాన్ హైస్కూల్ విద్యార్థి పదవతరగతి పరీక్షలో 589 మార్కులు సాధించిన విద్యార్థి మాస్టర్ వలిపే రామ్ చేతన్ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఐఓజిటి ఇంటర్నేషనల్ సంస్థవారి రూ. 25,000/- వేల రూపాయలు చెక్కును కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి చేతుల ద్వారా విద్యార్థికి బహుకరించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ - ఉప్పల్ ప్రజ్ఞాన్ విద్యార్థి మాస్టర్ వలిపే రామ్ చేతన్ పదవతరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించి తమ పాఠశాలతో పాటు ఉప్పల్‌కి మంచి పేరు తీసుకొచ్చారాని కొనియాడారు. విద్యార్థులు చేతన్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రజ్ఞాన్ యాజమాన్యం నాణ్యమైన విద్యాన ందిస్తూ ఉత్తమమైన ఫలితాలు సాధిస్తుందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఐఓజిటి ఇంటర్నేషనల్ సంస్థ ప్రెసిడెంట్ శ్రీ దుబ్బ లక్ష్మారెడ్డి , కోశాధికారి జెట్ట జనరల్ సెక్రటరీ గోనె ప్రభాకర్ రెడ్డి , సంస్థ సభ్యులు మేకల మేకల శామీర్పేట ధర్మారెడ్డి, షేర్ నర్సింహా రెడ్డి సల్లా ప్రజ్ఞాన్ పాఠశాల యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

- టియుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు




**హయత్ నగర్, జులై 26 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, గేజిటెడ్ ఆఫీసర్, పెన్షనర్స్, కార్మిక సంఘాల ఆధ్వర్యం లో జరుగుచున్న ఉద్యమ కార్యాచరణ మీటింగ్‌లో తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు, టీజీఈజేఏసీ జాయింట్ సెక్రటరీ రామినేని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం ఒప్పుకున్న విధంగా ప్రతి నెల 700 కోట్ల రూపాయలను విడుదల చేసి, పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెడికల్ రీయింబర్స్మెంట్ మీద వేసిన సీలింగ్ ను వెంటనే ఎత్తివేసి, మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులను వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయుల అకౌంట్ లలో జమ చేయాలని వారు అన్నారు. పిఆర్‌సి కమిటీ రిపోర్ట్ ను వెంటనే తెప్పించుకొని 50 శాతం ఫిట్మెంట్ తో పిఆర్‌సి ప్రకటించాలని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, గెజిటెడ్ ఆఫీసర్స్, పెన్షనర్స్ కార్మిక సంఘాల ఏ పిలుపు ఇచ్చిన అన్ని స్థాయిలలో ఉన్న తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రాథమిక సభ్యులు, నాయకులు ఉపాధ్యాయులు పాల్గొంటారని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీజీ ఈజేఏసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బొంరాస్ పేట 21.8 మి.మీ, దుద్యాల 28 మి.మీ వర్షపాతం నమోదు

- అకాల వర్షాలకు పత్తి పొలంలోకి చేరిన వర్షపునీరు
- బురదమయమైన గ్రామీణ రహదారులు



**బొంరాస్ పేట,జూలై 26(జనంసాక్షి):** గత 5 రోజుల నుండి బొంరాస్ పేట,దుద్యాల మండ లాల పరిధిలోని గ్రామాలు ఏకధాటిగా కురుస్తున్న అకాల వర్షాలకు తడిసి ముద్దయ్యాయి. బొంరాస్ పేట మండలంలో 21.8 మి.మీ,దుద్యాల్ మండలంలో 28 మి.మీ వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.అకాల వర్షాలకు పలు గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న పత్తి పంట పొలాల్లోకి వర్షపు నీరు వచ్చిచేరింది.మండల వ్యాప్తంగా పలు కాలనీలు, మట్టి రోడ్డు బురదమయమయ్యాయి.దీంతో వాహన దారులు ఇబ్బందులు పడ్డారు. వర్షాల దాటికి మండల పరిధిలోని బురాన్ పూర్ చిన్నవాగు ప్రాజెక్టు నిండుకుండలా మరి అలుగు పారుతుంది.దోమ మండల పరిధిలో కురిసిన వర్షాలకు మండల పరిధిలోని ఏర్పు మళ్ళ కాకరవాణి ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది.దీంతో ఆకట్టు రైతులు ఆనం దం వ్యక్తం చేస్తున్నారు.మరో రెండు రోజులపాటు విస్తారంగా వర్షాలు కురుస్తా యని వాతా వరణ శాఖ అధికారుల సూచన మేరకు మండల ప్రజల అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.

## కాటమయ్య బోనాల పండుగలో పాల్గొన్న మర్రి నిరంజన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం , జులై 26 (జనంసాక్షి):** ఆదిభట్లలో కంఠమహేశ్వర స్వామి బోనాల ఉత్సవాలు గౌడ సంఘం అధ్యక్షులు పల్లె సాంబయ్య గౌడ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ముఖ్య అతిథిగా ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి హాజ రయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడన్నల కుల దైవం కంఠమహేశ్వర స్వామి చల్లని దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, పాడిపంటలతో,అష్ట ఐశ్వర్యాలతో, సుభి క్షంగా ఉండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఈసి శేఖర్ గౌడ్,పల్లె గోపాల్ గౌడ్, భూపతి గల్ల మహిపాల్,మాజీ సర్పంచ్ దేవర యాదయ్య, భూపతి గల్లా రాజు, సాయిబాబాగౌడ్,ఆదిభట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పల్లె రజనీకాంత్ గౌడ్,రఘువీర్ గౌడ్, నరేందర్ గౌడ్,పాండురంగారెడ్డి, కోరే కలమ్మ జంగయ్య, శ్రీనివాసచారి,జంగయ్య, అమరేందర్,నరసింహ, పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో యాచారం మండలంలో బిజెపి జెండా ఎగరాలి

- రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ప్రభారీ పాపా రావు



**యాచారం, జులై 26 (జనంసాక్షి):** యాచారం మండలం కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల నేపథ్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్ పాపా రావు హాజరై మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ ను కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మలేక పోతున్నారని రాబోయే స్థానిక ఎన్నికలలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమలు ప్రజలలోకి తీసుకెళ్లి యాచారం మండలంలో జడ్పీటీసీ, ఎంపీపీ, గెలవడంతో పాటు ఎంపీటీసీ సర్పంచ్‌లు ఎక్కవ స్థానాలు గెలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎన్నికల కన్వినర్ అందెల శ్రీరాములు యాదవ్,బిజెపి సీనియర్ నాయకులు క్రమశిక్షణ కమిటీ సభ్యులు యాచారం మండల ఎన్నికల ప్రభారీ బోసుపల్లి ప్రతాప్ , కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్ ,ఎన్నికల మండల కన్వినర్ మేకల యాదగిరి రెడ్డి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు శ్రీధర్ రెడ్డి, నాగిని యాదయ్య , గొల్లపల్లి జంగయ్య గౌడ్, గోగికర్ రమేష్ , పగడాల శ్రీశైలం, మాజి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్, పిఎసిఎస్ డైరెక్టర్ కొండా మధుకర్ రెడ్డి, మాజి సర్పంచ్‌లు ఆంబోజి జగదీష్ యాదవ్, రాయకంటి విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధస్సును పెంపొందించుకోవాలి

- జేఎన్‌టియూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.కిషన్ కుమార్ రెడ్డి
- ఉన్నత విద్యతో పాటు యూరోప్ దేశాల వైపు దృష్టిసారించాలి

**మొయినాబాద్ జూలై 26 (జనంసాక్షి) :** ఉన్నత విద్యను అభ్యసించిన విద్యార్థులు కృత్రిమ మేధస్సుతో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలపాలని జేఎన్టియూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, మిషిన్ లర్నింగ్ ఇంజనీరింగ్ డిబిఎస్ టెక్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సీతారాం తాడేపల్లిలు పేర్కొన్నారు. శనివారం అమ్మాపూర్ చౌరస్తాలో గల జేబీఐఈటీ కళాశాలలో 14వ గ్రాడ్యుయేషన్ ఉత్సవాన్ని జేబీగ్రూప్ విద్యా సంస్థల కార్యదర్శి జే.వి. కృష్ణారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వారు పాల్గొని జ్యోతి ప్రజ్వాలన చేసి బీటెక్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ పట్టాలను అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీటెక్, ఎంటెక్, ఎంబీఏ పట్టాలు పొందిన విద్యార్థులు ప్రస్తుత పరిస్థితులు అమెరికాతో విద్యా ఉద్యోగాలు సన్నగిల్లుతున్న దృష్ట్యా దానికి ప్రత్యామ్నాయంగా యూరప్ దేశాల వైపు దృష్టిసారించాలని సూచించారు. అలాగే కృత్రిమ మేధా, మిషన్ లర్నింగ్ వంటి రంగాలలో మెండుగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని సూచించారు. ఇలాంటి అవకాశాలను, ఉద్యోగాలను అందిపుచ్చు కున్నప్పుడే ఆనందోత్సవాన్ని ఇస్తాయని సూచించారు. జేబీ గ్రూప్ విద్యా సంస్థ ద్వారా ఉన్నత విద్యను పూర్తి చేసిన విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించడం కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సంవత్సరం ఉన్నత విద్య పూర్తి చేసుకున్న వారిలో ఉద్యోగ అవకాశాలలో ప్లేస్మెంట్లో సంవత్సరానికి




16 లక్షలు పొందడంతో పాటు చివర నాలుగు లక్షల వరకు ప్లేస్మెంట్లో ఉద్యోగాలు సంపాదించుకోవడం విద్యార్థులను అభినందించారు. విద్యతో పాటు ఉద్యోగాలు కళాశాలలోనే కల్పించడం విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఎంతో గర్వకారణంగా ఉంటుందన్నారు. బీటెక్ పూర్తి చేసి ఉద్యోగాలకు వెళ్లకుండా పై చదువులను చదివే విధంగా జేఎన్టీయూ తరపున తమవంతు కృషి చేస్తామని వెల్లడించారు. అనంతరం కళాశాల కార్యదర్శి జేవి కృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థులలో నైపుణ్యం తీసుకురావడమే కాకుండా మంచి పరిశ్రమలు, కంపెనీలలో ఉద్యోగాలు అందించే దిశగా కృషి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బోర్డ్ ఆఫ్ గవర్నర్ డాక్టర్ ప్రొఫెసర్ ఇనాక్, విద్యా సంస్థల డైరెక్టర్ సంజయ్, జేబీఐఈటీ ప్రిన్సిపల్ కృష్ణమాచారి, పార్మసీ ప్రిన్సిపల్ ఏ.శ్రీనివాసరావు, రిటైర్డ్ అడిషనల్ డిఎస్పీ యాదయ్య, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మీ భద్రత... మీ చేతుల్లో...

- రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండండి
- వనస్థలిపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.మహేష్ గౌడ్

**హయత్ నగర్, జులై 26 (జనంసాక్షి):** రోడ్డు ప్రమాదాలు ఎప్పుడు, ఏ విధంగా సంభవిస్తాయో ఊహించడం కష్టం. క్షణాల్లో జీవితాలను తలకిందులు చేసే శక్తి ప్రమాదాలకు ఉంటుందని, రహదారు లపై ప్రయాణించేటప్పుడు అత్యంత జాగ్రత్తగా ఉండటం మనందరి బాధ్యతగా భావించాలని వారు అన్నారు. నిర్ణీత సమయాల్లో కార్యాలయాలకు, గమ్యస్థానాలకు చేరుకోవాలని తొందర, అజాగ్రత్త, నిర్లక్ష్యం వంటివి ప్రమాదాలకు దారితీస్తాయని వారు తెలిపారు. వేగంగా వాహనా లు నడపడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటివి భారీ నష్టాలకు కారణమవుతాయాని వారు పేర్కొన్నారు. వీటి వల్ల వాహనదారులే కాకుండా, పాదచారులు, ఇతర వాహనదారులు కూడా తీవ్రంగా ప్రభావితమవుతారని, రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్క రూ కొన్ని ప్రాథమిక జాగ్రత్తలు తీసుకోవడం తప్పని సరని వారు తెలియజేశారు. వేగ పరిమితిని పాటించండి, రహదారులపై నిర్దేశించిన వేగ పరిమితిని మించ వద్దు. ట్రాఫిక్ నిబంధనలు పాటించండి, సిగ్నల్స్, సైన్ బోర్డులు, లేన్ డిసిప్లిన్ వంటి ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించండి. మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దు, ఇది మీ జీవితానికే కాకుండా ఇతరుల జీవి తాలకు కూడా ప్రమాదం.



హెల్మెట్ ధరించండి, హెల్మెట్ ప్రాణాలను కాపా డుతుంది. సీటు బెల్టు ధరించండి, ఇది ప్రమాద సమయంలో తీవ్ర గాయాల నుండి రక్షిస్తుంది. అలసటతో డ్రైవింగ్ చేయవద్దు, నిద్రలేమి, అలసటతో డ్రైవింగ్ చేయడం ప్రమాదాలకు దారితీస్తుంది. వాహన నిర్వహణ, మీ వాహనం ఎప్పుడూ మంచి స్థితిలో ఉందని నిర్ధారించు కోండి. టైర్లు, బ్రేకులు, లైట్లు వంటివి క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. రోడ్డు భద్రత అనేది వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాదు, సామాజిక బాధ్యత కూడా. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, తగిన జాగ్ర త్తలు తీసుకోవడం ద్వారా రోడ్డు ప్రమా దాలను గణనీయంగా తగ్గించవచ్చుని, మీ భద్రత మీ చేతుల్లోనే ఉందని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నూతన బిజెపి కమిటీ పార్టీ బలోపేతంకు కృషి చేయాలి

- రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు పతంగి రాజ్ భూపాల్ గౌడ్

**రాజేంద్రనగర్, జూలై26(జనంసాక్షి):** రాజేంద్రనగర్ డివిజన్ ఎన్నికైన బిజెపి నూతన కమిటీ పార్టీ బలోపేతం దిశగా కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు పతంగి రాజ్ భూపాల్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో రాజేంద్రనగర్ డివిజన్ అధ్య క్షుడు సందీప్ ముదిరాజ్‌కు నూతన కమిటీ నియామక పత్రాన్ని అందజేశారు. నూతన కమిటీ లో ఉపాధ్యక్షులుగా మల్లేష్ చారి, తొండుపల్లి మల్లేష్, పి.సురేందర్, సరిత రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా యు.పవన్ , ఎస్. రాజు, రాజశేఖర్ రెడ్డి కార్యదర్శిలు గా డి.కవిత, విష్ణు వర్ధన్ రెడ్డి బి.అంబిక, డి.పర్వతాలు యాదవ్, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, కార్యనిర్వాక సభ్యులుగా ఎల్.వెంకటేష్, నరసింహ, జ్ఞానేశ్వర్, జంగయ్య,సాగర్ రెడ్డి ,ముత్యం రెడ్డి, ప్రకాష్ రెడ్డి, శివశంకర్ ముదిరాజ్‌లు నూతన కమిటీలో ఎన్నుకున్నారు.



## సైబర్ నేరాలు,మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- రోడ్డు భద్రత నియమాలు పాటించాలి ఏఎస్ఐ రాములు

**బొంరాస్ పేట,జూలై 26(జనంసాక్షి):** మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి చౌరస్తాలో శనివారం ఏఎస్ఐ రాములు ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని,బ్యాంకు నుండి మాట్లాడుతున్నామని సైబర్ మోసగాళ్లు ఫోన్ చేస్తే అటువంటి కాల్స్ పై అప్రమత్తంగా ఉండాలని,రోడ్డు భద్రత నియమాల్లో భాగంగా ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించి లైసెన్సు కలిగి ఉండాలని,మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మద్యం సేవించి వాహనాలు నడపరా దని అటువంటి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుళ్లు ఉన్నారు.



## మచ్చ బొల్లారం ఉజ్వల భూలక్ష్మమ్మ దేవాలయంలో బోనాల సందడి





**అల్వాల్, జూలై 26 (జనంసాక్షి):** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం లోని ఉజ్వల భూలక్ష్మమ్మ దేవాలయంలో బోనాల పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగపుత్ర సం ఘం ఆధ్వర్యంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోతురాజుల విన్యాసాలు, మేళతాళాలతో ఊరేగింపుగా బోనాలు తీసుకెళ్లారు. సంఘం నాయకులు చింత వెంకటేష్, నర్సింగ్ రావు, జి.వెంకటేష్, రాజయ్య, యాదగిరి తదితరులు నిర్వహణలో చురుగ్గా పాల్గొన్నారు. మహిళలు, యువత శక్తి శివాలంకృతంగా అమ్మవారికి బోనాలతో నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పుడమి పాఠశాలలో ఘనంగా బోనాల ఉత్సవాలు




**ఇబ్రహీంపట్నం , జులై 26 (జనంసాక్షి):** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలోని పుడమి పాఠశాలలు బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్ర మంలో స్కూల్ ప్రిన్సి పాల్ రాజు, ఇన్చార్జి నవీన్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## తాండూరు పట్టణ పోలీస్టేషన్ నుంచి మహేష్ కుమార్ సైబర్ వారియర్ గా ఎంపిక

- టీజీసీఎస్బీ డైరెక్టర్ శిఖా గోయా ద్వారా ప్రశంసలు
- అభినందించిన తాండూరు డీఎస్పీ, పట్టణ సీఐ



**తాండూరు జులై 26(జనంసాక్షి):** సైబర్ నేరాల నియంత్రణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో(టీజీసీఎస్బీ) ఆధ్వర్యంలో హైదరాబాద్ బంజారహిల్స్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 25 మంది సైబర్ వారియర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఇందులో 15 మందిని ఎంపిక చేసి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రాలను అందజేశారు. ఇందులో భాగంగా తాండూరు పట్టణ పోలీస్టేషన్ నుంచి మహేష్ కుమార్ సైబర్ వారియర్ గా ఎంపికయ్యారు. శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరచడం పట్ల టీజీసీఎస్బీ డైరెక్టర్ శిఖా గోయల్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, పట్టణ సీఐ సంతోష్ కుమార్ లు సైబర్ వారియర్ గా ఎంపికైన మహేష్ కుమార్ ను అభినందించారు. సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

- మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి



**తాండూరు జులై 26(జనంసాక్షి):** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి అన్నారు.శనివారం పట్టణంలో ని సాయిపూర్ ఎస్టీ హాస్టల్ ను మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి సెంట్రింగ్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య మరియు పట్లోళ్ల నరసింహులు జుబేర్నాల ప్రభాకర్ గౌడ్ రామకృష్ణతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని వ్యాధులు రాకుండా పరిసరాలను శుబ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థులు వ్యాధుల బారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జుబేర్ లాల, ప్రభాకర్ గౌడ్, మున్సిపల్ ఇంచార్జ్ శానిటరీ ఇనుస్పెక్టర్ వెంకటయ్య, జవాన్లు ఉన్నారు.

# 31 వరకు దోస్త్ అడ్మిషన్ స్పెషల్ ఫేజ్

**చేవెళ్ల, జులై 26 (జనంసాక్షి):** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం ప్రవేశం కోసం దోస్త్ అడ్మిషన్ స్పెషల్ ఫేజ్ ఈ నెల 31 వరకు అవకాశం కల్పించినట్లు చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సి పాల్ కాంచనలత పేర్కొన్నారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలి, కమిషనర్ కళాశాల విద్య ఈ మేరకు అవకాశం కల్పించినట్లు ఆమె చెప్పారు. ఇంతవరకు రిజిస్ట్రేషన్ చేసుకోని విద్యార్థులు.. అలాగే రిజిస్ట్రేషన్ చేసుకుని సెల్ఫ్ రిపోర్ట్ చేసుకోనివారు దోస్త్ ద్వారా ఈ నెల 31 వరకు వెబ్ ఆప్షన్ పెట్టుకోవచ్చని ఆమె చెప్పారు. ఆగస్టు 3న సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. ఆగస్టు 4 నుంచి 6వరకు కళాశాలలో హాజరు కావాలని వివరించారు. చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి. కామ్ కంప్యూటర్ అప్లికేషన్, జనరల్, బీఏ, బీఎస్సీ ఫిజికల్ సైన్స్, లైఫ్ సైన్స్ వంటి కోర్సు అందుబాటులో ఉన్నా యన్నారు. చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరుటకు విద్యార్థులు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. 31 తేదీనే సీట్లు కేటాయించ బడుతాయని సూచించారు.

# ఇండస్ వ్యాలీ స్కూల్‌లో వినూత్న విద్యా విధానం



**కొడంగల్ ,జూలై 26(జనంసాక్షి):** పిల్లల్లో ఆసక్తి రేకెత్తిస్తున్న విద్య విధానం, గతంలో చదివిన చదువులకు ఇప్పటి చదువులకు చాలా తేడా ఉంది. నేటి విద్యా విధానంలో చాలా మార్పులు వచ్చాయి కావున విద్యార్థులు బాల్యం నుండే రాణించాలనే ఉద్దేశ్యంతో వినూత్న బోధన పద్ధతు లను తమ పాఠశాలలో అవలంబిస్తున్నామని ఇండస్ వ్యాలీ స్కూల్ ప్రిన్సి పాల్ పాలమూర్ రాజేందర్ రెడ్డి తెలియజేశారు. పాఠశాలలో అచ్చుల మాలని తయారు చేసి, ఒక విద్యార్థి మెడలో వేసి, మరో విద్యార్థితో ఆ అచ్చులను చదివించడం, మౌకికంగా మాలలో ఫలానా అక్షరం ఎక్కడ ఉందని విద్యార్థులను గుర్తించమనడం ద్వారా బట్టి విధానానికి స్వస్తి చె ప్పి, బోధనోపకరణాలతో, ఆటపాటలతో విద్యను అందించడం "లెర్నింగ్ విత్ ఔట్ బర్డెన్" అనే విద్యకమిషన్ నియమం పాటించిన్నట్టు అవుతుందని ప్రిన్సిపాల్ పాలమూర్ రాజేందర్ రెడ్డి అభిప్రాయం వ్యక్తపరిచారు.

## సుసైడు స్టారు కౌశిక్ రెడ్డి

# రేవంత్ రెడ్డికి క్షమాపణలు చెప్పాలి

- పత్తి కుమార్



**కాప్రా,జులై 26 (జనంసాక్షి):** సూసైడ్ స్టార్, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వెంటనే క్షమాపణలు చెప్పా లని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పత్తి కుమార్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పైనా కారు కూతలు కూసిన పాడి కౌశిక్ రెడ్డి బేష రతుగా క్షమాపణలు చెప్పకపోతే. నీకు పాడే కడతామన్నారు. గత 10 సంవత్సరాల కెసిఆర్ పాలనలో ప్రజలకి ఏమి చెయ్యలేక ప్రజలు కొడితే పాతాళంలోకి పోయినరు రేవంతన్న ప్రజాపాలన చేస్తుంటే ఓర్వలేక పిచ్చిపట్టిన కుక్కలాగా మొరుగుతా ఉన్నారు ఇప్పటికి అయిన బేషరతుగా క్షమాపణలు చెప్పాలని. లేనిచో గజ్జికుక్క కౌశిక్ రెడ్డి ని తరిమి కొడుతామని హెచ్చరించారు.

## కార్గిల్ విజయం

# సైనికుల త్యాగాలకు ఘన నివాళి



**అల్వాల్,జులై 26(జనంసాక్షి):** కార్గిల్ విజయ్ దినాన్ని పురస్క రించుకుని మాతృభూమి రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన అ మరవీరులకు గద్దర్ అభిమానుల సంఘం, అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ, జజ్జనక కళామండలి, ఎస్సీ, బీసీ, ముస్లిం ఫ్రంట్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ ఎస్సీ ఎస్టీ ఫెడరే షన్ (న్యూ ఢిల్లీ), తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘాలు ఘనంగా నివాళుల ర్పించాయి. దేశ రక్షణే భావిస్తూ సేవలందిస్తున్న భారత సైనికుల కు "నీల్,లాల్ సలామ్" తెలిపారు. దేశ రక్షణలో నిబద్ధతతో సైని కులకు, ప్రజలకు కార్గిల్ విజయ్‌దివస్ శుభాకాంక్షలు తెలిపారు.

# లయన్స్ క్లబ్ హెూప్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్థిక చేయూత



**శేరిలింగంపల్లి, జులై 26 (జనంసాక్షి) :** సమాజంలో ఆర్థికంగా మంచి స్థానంలో లేకున్నా విద్యాపరంగా ఉన్నత స్థానంలో నిలిచిన వారికి తప్పకుండా అత్యుత్తమ భవిష్యత్తు లభిస్తుందని లయన్స్ క్లబ్ హెూప్ వ్యవస్థాపక అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ పరిధి హుడా కాలనీలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇదే ప్రాంతానికి చెందిన మనీషా అనే బీటెక్ విద్యార్థిని తోపాటు నలుగురు విద్యార్థులకు కలిపి 75 వేల రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యార్థి దశలో విద్యను అభ్యసించాలని, ఉన్నతమైన చదువులు చదువుకోవడం ద్వారా భవిష్యత్తులో దేశానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు విద్య మంచి అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. మనిషా తో పాటు ఇతర విద్యార్థులు చదువులో బాగా రాణిస్తున్నప్పటికీ ఆర్థిక కారణాలు అడ్డంకిగా మారడంతో చదువులో ఇబ్బందిని ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకున్న లయన్స్ క్లబ్ హెూప్ సేవా సంస్థ సదరు విద్యార్థులకు ఆర్థికచేయుతను అందించడానికి ముందుకు రావడం జరిగిందని, ఇందులో భాగంగానే 75 వేల రూపాయల ఆర్థిక ప్రోత్సాహాన్ని అందజేయడం జరిగిందన్నారు. సమాజంలో విద్య అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తుందని, పేదరికాన్ని కారణభూతంగా చూపిస్తూ ఎవరు చదువుకు దూరం కాకూడదన్నదే తమ ప్రధాన ధ్యేయమన్నారు. ప్రతి విద్యార్థి చదువుకోవడం ద్వారా వ్యక్తిగత వికాసం, సామాజిక విజ్ఞానాన్ని అందుపుచ్చుకున్నప్పుడే ఆ సమాజ ఎదుగుదల, దేశ అభ్యున్నతి సాధ్యపడుతుందని తెలిపారు. అందుకే పేద, ధనిక అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరూ విద్యారంగంలో రాణించడం ద్వారా వారి కుటుంబ ఎదుగుదలకు మూలస్తంభంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. తమ లయన్స్ క్లబ్ ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమంది నిరుపేద వర్గాలకు ఇప్పటికే అనేక హితోదిక సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. నిరుపేదలకు చేయూతనందించడమే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగానే ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలను చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇక ముందు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరిన్ని చేపడతామని, లయన్స్ క్లబ్ అంటేనే సేవా కార్యక్రమాలకు చిరునామా అని కొండా విజయ్ కుమార్ అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు బర్క మల్లేష్, బసిరెడ్డి మధుసూదన్ రెడ్డి, చుక్కపల్లి సాంబశివరావు, గాలి కృష్ణ, రెడ్డి ప్రవీణ్ రెడ్డి, సింగం దాసరి రాజశేఖర్, ఆయా విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల హృదయాల్లో దేశభక్తి పెంపొందించుకోవాలి

- భారత సైనికుల శౌర్య దేశభక్తికి నిదర్శనం
- దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు పుష్పాంజలి
- కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్



**తాండూరు జూలై 26 (జనంసాక్షి):** విద్యార్థుల హృదయాల్లో దేశభక్తి పెంపొందించుకోవాలని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు , మేనేజింగ్ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్ అన్నారు. శనివారం తాండూర్ పట్టణం వినాయక చౌక్ సమీపంలోని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్‌లో కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమ ం నిర్వహించారు. కార్గిల్ యుద్ధ సమయంలో భారత సాయుధ దళాలు ప్రదర్శిం చిన వీరత్వం, త్యాగాన్ని గౌరవంగా స్మరించుకున్నారు.ఈ కార్యక్రమం ఉత్సాహ భరిత స్వాగత ప్రసంగంతో ప్రారంభించారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులకు పుష్పాంజలి సమర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన కార్గిల్ యుద్ధంపై ఆధారిత నాటకం దేశభక్తి, భారత సైనికుల ధైర్యసాహసాలను అద్భుతంగా ప్రతిబింబించారు.ఈ సందర్భంగా కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ భారత్ సగర్వంగా తలెత్తుకునేలా జవాన్‌లు తమ జీవితాలను అంకితం చేశారని గుర్తు చేశారు.భారత సాయుధ దళాల అమిత సాహసం, ఆత్మవిశ్వాసాన్ని గౌరవించడమే కాకుండా, విద్యార్థుల మనసుల్లో దేశభక్తి మరియు జవాబుదారీతనాన్ని కూడా మరింతగా కలిగించిందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు నాయకత్వ లక్షణాలు ఎంతో అవసరం

- ప్రిన్సిపల్ వాణి ప్రసాద్




**శేరిలింగంపల్లి, జూలై 26 (జనంసాక్షి) :** ప్రతి ఒక్కరూ తో వ్యక్తిగత జీవితంలో ఉత్తమ పౌరులుగా ఎదగడానికి ప్రారంభ దశలో నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని శేరిలింగంపల్లి శ్రీ చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత శుక్రవారం పాఠశాలలో విద్యార్థు ల కోసం పాఠశాల స్థాయి ఎన్నికల నిర్వహించడం జరిగిందని, ఇందులో ప్రధాన ంగా హెడ్ బాయ్, హెడ్ గర్ల్, స్పోర్ట్స్ కెప్టెన్, సిసిఏ కెప్టెన్, హౌస్ కెప్టెన్, ఆదా విభాగాలలో వైస్ కెప్టెన్లకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలలో నిర్వహించడం జరి గిందని పేర్కొన్నారు. విద్యార్థులలో పోటీ తత్వం పెరిగి ప్రతి కేటగిరికి పలువురు విద్యార్థులు పోటీ పడడం జరిగిందన్నారు. కాగా వెలువడిన ఫలితాల ఆధారంగా పాఠశాల హెడ్ బాయ్‌గా వెంకట్, హెడ్ గల్ గ అక్షర, స్పోర్ట్స్ కెప్టెన్ గా ఇమ్మా నుయేల్, సిసిఏ కెప్టెన్ గా సౌమ్య పోటీలో గెలుపొందడం జరిగిందని, ఆయా విభాగాలలో లీడర్లుగా ఎంపికైన వారికి బ్యాడ్జెస్ తోపాటు మెడల్స్ ను అందించి ప్రత్యేకంగా అభినందించడం జరిగిందని తెలియజేశారు. తమ పాఠశాలలో విద్యార్థులకు ప్రతి విద్యా సంవత్సరంలో పరికరంతో పాటు కోకరికులం ఆక్టివి టీస్ పకడ్బందీగా చేపడతామని, తద్వారా విద్యార్థులకు గుణాత్మకమైన విద్య తోపాటు సామాజిక బాధ్యత, అవగాహన, ప్రాపంచిక విషయాలతో పాటు అనేక అంశాలలో విజ్ఞానం, నైపుణ్యం పెంపొందుతాయన్నారు. అందువల్లనే శేరిలిం గంపల్లిలో అత్యుత్తమ పాఠశాలల్లో శ్రీ చైతన్య పాఠశాల కూడా ఒకటిగా మన్న నలు అందుకుంటుందన్నారు. విద్యార్థి దశలో సామాజిక స్పృహ, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుంటే భవిష్యత్తులో అత్యుత్తమ పౌరుల ంగా, బాధ్యత కలిగిన వ్యక్తులుగా సమాజంలో ఉన్నత స్థానానికి చేరుకుంటారని ప్రిన్సిపాల్ వాణి ప్రసాద్ వివరించారు. పాఠశాల అంటే విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలనే కాకుండా భవిష్యత్తు వ్యక్తిగత జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యను సమయ స్ఫూర్తితో పరిష్కరించుకునేలా తగిన విజ్ఞానాన్ని సమర్థించుకోవడానికి తోడ్పాటు అందించాలని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం శివరామ కృష్ణ, ప్రాంతీయ ఇన్చార్జి పద్మజ, జోనల్ కోఆర్డినేటర్ వెంకట శివ, వైస్ అకాడ మీ డీన్ రాజేష్, ఉపాధ్యాయులు, జోనల్ పిఈటిమధు, సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లిదండ్రులకు గౌరవం.. పిల్లలకు మార్గదర్శనం

- జూలై 4వ ఆదివారం జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం



**హైదరాబాద్ జూలై 26(జనంసాక్షి):** తల్లిందండ్రులు తమ పిల్లలపై చూయించే ప్రేమ ఆప్యాయతలు, వాళ్ళ పెంపకం, బాధ్యత పట్ల చేసే నిస్వార్థమైన సేవ లను, త్యాగాలను మననం చేసుకోవడం, గౌరవించడం, ప్రతిసంవత్సరం జులైలో వచ్చే నాల్గవ ఆదివా రాని పండుగలా జరుపుకుంటారు. పిల్లల పెంపక ంలో తల్లిదండ్రుల పాత్ర అద్భుతం, వాళ్ళు చేసే త్యాగాలు వెలకట్టలేనివి. నేటి యువతరం వాళ్ళ తల్లి దండ్రులు పడే కష్టాలను అర్థం చేసుకొని, బాధ్యతగా మసులుకోవడమే వాళ్ళ తల్లిదండ్రులకు ఇచ్చే అద్భుతమైన బహుమానం .తల్లిదండ్రులు తమ పిల్లల కోసం చేసే త్యాగాలకు, చూపించే ప్రేమకు, సంరక్ష ణకు గుర్తుగా ఈ రోజును జరుపుకుంటారు.పిల్లలు తమ తల్లి దండ్రుల పెంపకం పట్ల కృతజ్ఞతను, ప్రేమ ను వ్యక్తపరుస్తూ, గౌరవం ఇచ్చే ఒక్కరోజే వాళ్ళ ఆశలకు అతిపెద్ద ఉతేజాన్ని కలిగిస్తుంది. తల్లిదండ్రు లు పిల్లల జీవితాలను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తారు, చాలా మంది పిల్లల జీవితాల్లో ఇంకా అతి ముఖ్యమైన వ్యక్తులు వారి తల్లి దండ్రులే అవుతారు. సాధారణ సమాజంలోకి ప్రవేశించడం కోసం మీరు వెచ్చించిన సమయం, కృషి, ప్రేమకు కృతజ్ఞత తెలియజేయాల్సిన బాధ్యత పిల్లలపై ఉన్నది. యువతరం తెలుసుకోవలసిన ఈ రోజు జ్ఞాపకం పెట్టుకొని ఆలోచిస్తే, తల్లిదండ్రులు ఎదుర్కొనే సమస్యలు, కష్టాలు కళ్ళముందు కదలాడుతాయి. ఇది మీ రక్త తల్లి దండ్రులైనా, లేదా మీ జీవితంలో వారు పోషించిన పాత్ర కారణంగా మీరు మీ తల్లిదండ్రులుగా భావించే వారైనా, అది పట్టింపు లేదు. మీ జీవితాంతం మీకు అండగా నిలిచారని, మిమ్మల్ని జాగ్రత్తగా చూసుకు న్నారని మీరు ఈ రోజు ఉన్న వ్యక్తిగా మారడానికి మీకు సహాయం చేశారని మీరు నమ్మే వ్యక్తి ఇదే. జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం అంటే ఇదే, మరియు ప్రపంచవ్యాప్తంగా తల్లిదండ్రులు చేసే ప్రతిదాన్ని గుర్తించడానికి ఇది అందరికి సరైన అవకాశాన్ని అందిస్తుంది. మీ సమయంలో చిన్న మార్పులతో జాతీయ తల్లిదండ్రుల దినోత్సవాన్ని జరు పుకోవడానికి మీ తల్లిదండ్రులతో కొంత సమయం గడపడంలాంటి మెరుగైన మార్గం ఎంచుకోండి. మీరు కలిసి భోజనం చేయడానికి బయటకు వెళ్లవ చ్చు లేదా మీరందరూ ఆనందించే ఒక కార్యక లాపా న్ని చేయడానికి కొంత సమయం గడపండి. . బహు శా మీరు చిన్నప్పుడు మీరందరూ ఆనందించిన సమ యాన్ని మీరు కూడా చేయవచ్చు? జాతీయ తల్లి దండ్రుల దినోత్సవాన్ని ప్రత్యేక రోజుగా మార్చడానికి మీరు ఇబ్బంది పడుతూ డబ్బు ఖర్చు చేయనవసరం లేదు. మీరు మీ తల్లిదండ్రులతో కొంత సమయం గడపాలి మీరు ని ఎంతగా అభినందిస్తున్నారో వారు గ్రహించేలా చేసుకోవడం. తల్లిదండ్రులైనా వాళ్ళు కూడా వారి తల్లిదండ్రులను గౌరవించడం నేర్చుకోవా లి, అది వాళ్ళ పిలల్లకు మార్గదర్శనం అవుతుంది. వృద్ధులుగా మారిన తల్లిదండ్రులకు ప్రతి రోజు తల్లి ందండ్రుల దినోత్సవంగా ఉన్నప్పుడే నిజమైన పం డుగ వచ్చినట్టు అవుతుంది ఆ వృద్ధ తల్లిదండ్రులకు.

మంచిమార్పు కోరు కోవాలి తల్లిదండ్రులు, వాళ్ళ పిల్లలకు ఆదర్శం అవుతు ంది. ఆదర్శమైన పరిణితి కలిగి ఉండడడమే తల్లిదండ్రు లకు అందించే అద్భుతమైన బహుమానం అవుతుంది. అన్ని విద్యాసంస్థలలో చేరే ప్రతి విద్యార్థికి వారి తల్లిదండ్రు లు పడే కష్టాలను, మనస్సులో దాచుకునే బాధలను విద్యాసంస్థలు విద్యార్థులకు తెలియజేయగలిగితే అద్భు తమైన నవయు వతరం తయారవుతుంది.



**డాక్టర్. వై. సంజీవ కుమార్,**
**ఫౌండర్, ప్రెసిడెంట్, స్కై ఫౌండేషన్**
**9393613555, 9493613555**

# క్రిక్ భాక్స్ క్రికెట్ ప్రారంభోత్సవంలో

## మాజీ మేయర్ జక్క వెంకటరెడ్డి



**బోడుప్పల్ జూలై 26(జనంసాక్షి):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పిఅండ్‌టి కాలనీ హెచ్ డిఎఫ్‌సి బ్యాంక్ వెనకాల క్రిక్ బాక్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ  యువతలో క్రీడా స్పూర్తిని నూరిపోసేందుకు ఆటలు మానసిక ఉల్లాసానికి ఉపయోగపడతాయని "క్రీడలు వ్యక్తిత్వాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా టెక్నాలజీ ఆధారిత జీవనశైలిలో యువత క్రీడల పట్ల ఆసక్తి కనబరచడం అభినందనీయం. భాక్స్ క్రికెట్ వంటి పోటీలతో వారి దేహపుష్టికి తోడు, మానసి క ఉల్లాసం కూడా కలుగుతుంది," అని అన్నారు. క్రిక్ బాక్స్‌ఏర్పాటు చేసిన నరేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త కిషోర్ గౌడ్, మేడ్చల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్, పీర్జాదిగూడ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు పైళ్ల ప్రభాకర్ రెడ్డి,  పాల్గొన్నారు.

# భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ

## మాజీ చైర్మన్  జన్మదిన వేడుకలు



**గణపురం, జులై 26(జనంసాక్షి):** గణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహా రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బైరగాని కుమార స్వామి గౌడ్, గంజి జన్నయ్య, గొల్లపల్లి మాజీ సర్పంచ్‌తోట మానస శ్రీనివాస్ ,మామిళ్ల సాంబయ్య, హఫీ జ్ మాజీ సీనియర్‌నాయకులు,గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు  పాల్గొన్నారు.

# కేజీబీవీ నూతన ఎస్‌ఓగా బాధ్యతలు చేపట్టిన కె.కనకలక్ష్మి



**మహదేవపూర్ జూలై 26  (జనంసాక్షి):** మహదేవపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో శనివారం రోజున నూతన ఎస్‌ఓగా కే కనకలక్ష్మి బాధ్యతలు చేప ట్టారు. గతంలో పలిమెల మండలంలోని కేజీబీవీలో సీఆర్‌టీ గా విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బోధన. ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు

- కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, జూలై 26(జనంసాక్షి):** అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులపంపిణీ పంపిణీ చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎంతోకాలంగా కొత్త రేషన్ కార్డులు పంపిణీ కోసం ప్రజలు ఎదురుచూస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అనం తరం ఏడు లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని రాష్ట్ర ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడంతో పెద ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ ఉన్న కార్డులలో కుటుంబ సభ్యులను జోడిం చడం లాంటి పనులు ఎప్పటికప్పుడు నిరంతర ప్రక్రియ లాగా ప్రభు త్వం ఏర్పరచటం రేషన్ కార్డు పై ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందించడం పట్ల నిరుపేద ప్రజలు హర్షంవ్యక్తం చేస్తున్నారని అన్నారు.

# నస్పూర్ కేజీబివిలో స్పాట్ అడ్మిషన్లు

**నస్పూర్ (జనంసాక్షి):** నస్పూర్ పట్టణంలోని కస్తూరిభ గాంధీ బాలికల విద్యాలయంలో ఈ నెల 28వ తేదీన స్పాట్ అడ్మిషన్లు కల్పిస్తున్నామని కేజీబివి స్పెషల్ ఆఫీసర్ మౌనిక ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ఎంపీసి మాధ్యమంలో పది సీట్స్,ఆరవ తగతిలో పది సీట్స్ కలవని అర్హులైన విద్యార్థినిలు 28వ తేదీన జరిగే స్పాట్ అడ్మిషన్లో పాల్గొని అడ్మిషన్లు పొందగలరని తెలిపారు.

# ప్రతి ఇంటిలో మొక్కలు నాటాలి

- బండ్ల గూడెం గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమం
- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్



**జనగామ ప్రతినిధి, జూలై26 (జనంసాక్షి):** లింగాల గణపురం మండలం బండ్లగూడెం గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకొని అధికారులు స్వయం మహిళా సంఘాల సభ్యులతో కలిసి మొక్కను నాటారు.స్వయం సహాయక సంఘాల మహిళ లందరూ ప్రతి ఇంటికి మొక్కలు పంపిణీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటికి ఇండ్లలో పెంచుకునే 6 మొక్కలను మహిళలకు అందజేస్తూ అందజేసిన ప్రతి మొక్క నాటే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒక్క మొక్క కూడా వృధా కానీయరా దన్నారు. పచ్చదనం పెంపుతో పర్యావరణం పరిరక్షింపబడుతుం దని, వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని ప్రతి ఒక్కరికి అవగాహన పరచాలన్నారు. అంతేగాక మొక్కలు పెంచకపోతే ఆక్సిజన్ కొరత ఎదుర్కొంటామని భవిష్యత్ తరాలకు ఇబ్బందులు ఎదురవ్వకుండా అందుకు కావలసిన మొక్కలు విరివిగా నాటాలన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంలో చేపట్టాలని విస్తృత ప్రచారం చేయా లన్నారు. అదనపు కలెక్టర్ వెంట మండల అభివృద్ధి అధికారి స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారు.

# పాడి కౌశిక్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి



**చేవెళ్ల, జులై 26 (జనంసాక్షి):** సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ బక్కరెడ్డి యాదిరెడ్డి డిమాండ్ చేశారు. చేవెళ్ల పోలీస్ స్టేషన్లో కౌశిక్ రెడ్డి పై శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ...సీఎంపై అహంకారంతో చిల్లర, అను చిత వ్యాఖ్యలు చేసిన కౌశిర్రెడ్డిపై చర్యలు తీసుకోవాలన్నారు. రాజకీయంలో, ప్రజా ప్రతినిధి స్థానంలో ఉండి హుందాగా ప్రవర్తించాల్సిన ప్రజా ప్రతినిధులు చౌక బారు మాటలతో దిగజారి పోతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల లీగల్ సెల్ ప్రెసిడెంట్ బి.ఆనంద్, డి.సురేందర్, మహేష్, కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ పాండు యాదవ్ తదితరులు ఉన్నారు.

# విద్యుత్ సమస్యలపై అధికారులకు వినతి



**రాజేంద్రనగర్,జూలై26(జనంసాక్షి):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఓంనగర్ కాలనీలో విద్యుత్ సమస్యలు పరిష్క రించాలని ఓం నగర్ కాలనీ అధ్యక్షులు తీగుళ్ల శ్యాములు గౌడ్  ఎస్సీ అధికారి రామ్మోహన్ రావుని కలిసి వినతి పత్రం అందజేసి వివరిం చారు. దానికి వెంటనే స్పందించిన అధికారులు ఓం నగర్ కాలనీలో పర్యటించి సమస్యలను ప్రణాళిక వేశారు.  వర్షాలు తగ్గుముఖం పట్టాక విద్యుత్ సమస్యలన్నీ బాగు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఈ రత్నాకర్ రావు, ఏడీఈ సత్యనారాయణ ఏఈ మల్లేష్, రాజ్ లైన్ మాన్ కృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, కాలనీవాసులు లక్ష్మణ్ రమేష్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంద క్రిష్ణ మాదిగను సన్మానించిన

## ఎంఆర్ పిఎస్ నాయకులు



**కూకట్ పల్లి, జులై 26(జనంసాక్షి):** అన్ని వర్గాలపేదల, దళితుల హక్కులకై నిరంతరం అలుపెరుగనిపోరాటం చేసి ఎస్సి వర్గీకరణ సాధించి పద్మశ్రీ పురస్కారానికి అర్హుడై రాష్ట్రపతి చేతులు మీదుగా అవా ర్డు అందుకున్న మంద క్రిష్ణ మాదిగ ను ఎంఆర్‌పిఎస్ మాజీ యూత్ లీడర్ బుల్లెట్ రవి, అర్జున్, సీనియర్ బీసీ నాయకుడు తేల్ల హరికృష్ణతో కలిసిలు ఘనంగా సన్మానించారు. శనివారం బిజెపి సీనియర్ నాయకుడు మాధవరం కాంతారావు బోయన్ పల్లి మల్లారెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంద క్రిష్ణ మాదిగను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి అంబేద్కర్ విగ్రహం బహుకరించారు. కార్యక్రమంలో నజీర్, రహ మాన్, శంకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.